# ఫలించని తాంబూలాలు

"చదువది యెంతగల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న ఆ చదువు నిరర్థకంబు" అని భాస్కర శతకం—ఆ కాలంలో ఒక్క రసజ్ఞతే లోపించింది కాబోలు చదువుకున్న వారిలో కొంతమందికి ఈ రోజుల్లోనే ఆ కవి ఉంటే రసజ్ఞతతో పాటు "సంస్కారం" కూడా చేర్చి ఉండేవాడు

స్నానసంధ్యలు ముగించుకుని అవధాన్లు గారు కావ్య పఠనం చేస్తున్నారు.

"అబ్బ! ఇంకా ఎప్పుడు లేస్తారండి భోజనానికి? ఒకప్రక్క పన్నెండు గంటలు దాటుతూంటే ఎంత పెందరాళే వంట చేసుకుంటే ఏం లాభం. మన వేళ మాత్రం మన కవ్వాలి ఒంటిగంట దాటకుండా ఏనాడు భోజనం చేశారని! ఆ గ్రంథ పఠనంలో పడితే ఇంక అన్నం నీళ్ళు కూడా అక్కర్లేదు ఆ దేమిటో అంత పిచ్చి!" అంటూ కామాక్షమ్మ గారు వంట గదిలోనుంచి మహా విసుగ్గా వచ్చి అవధాని గారి దగ్గర నుంచుంది.

"ఉండు వస్తున్నా మంచిపట్టులో ఉన్నపుడే వస్తావు. దీనిలో ఆనందం నీకేలా తెలుస్తుంది?" అంటూ యథాప్రకారం తన ధోరణిలో పడి పోయాడు అవధాన్లు.

"మీకేనండీ చెప్తున్నది. ఒంటిగంట కూడా అవుతున్నది. ఎంత పిచ్చి ఉంటే మాత్రం దానికి కూడా ఒక అంతుండద్దూ? ఎంత సేపని వంటగదిలో ఇట్లా మడిగట్టుక్కూచోమంటారూ. ఎదుటివాళ్ళ కష్టసుఖాలు మాత్రం ఊహించ నక్కరలేదూ! ఇంటి విషయాల్లో కూడా బొత్తిగా పట్టించుకోటమే మానేశారు. ఒక్కదాన్ని ఎన్నింటికని తంటాలు పడేదండి! తనకోపమంతా ఒక్కసారి వెళ్ళబుచ్చింది కామాక్షమ్మ.

"అబ్బబ్బ! ఏంగోల! పదనే వస్తున్నా, వడ్డించు, ఇంతలోకే"

"వడ్డించటం ఎంతసేపు" చాలా సేపైంది వడ్డించి అంటూ కామాక్షమ్మ వంటింట్లోకి దారితీసింది.

ఇహా తప్పదురా భగవంతుడా అనుకుంటూ ఆమెను అనుసరించాడు అవధాన్లు.

నెమ్మదిగా భోజనం ముగించుకుని వచ్చి భుక్తాయాసం తీర్చుకుంటున్న అవధాన్ల గారితో మళ్ళీ సంభాషణ ప్రారంభించింది కామాక్షమ్మ

"అయితే మొన్న బెజవాడనుంచి వచ్చిన ఉత్తరం సంగతి ఏమైనా ఆలోచించారా?"

"ఏ ఉత్తరం సంగతి"

"అదేనండీ అబ్బాయి పెండ్లి సంబంధము విషయం."

"అదే చూస్తున్నా "

"చూడటం ఏమిటండీ అసలు ఆ ఉత్తరం ఎక్కడ పడేశారు? పోనీ సంగతు లేమిటో చెప్తారా అంటే అదీ లేదు. అసలా విషయమే మర్చిపోయినట్లున్నారే!"

"ఆ! ఏముంది! అబ్బాయిని వచ్చి వాళ్ళ పిల్లని చూసుకోమని వ్రాశారు."

"అవును నేనూ అదే అంటున్నా అబ్బాయి మళ్లీ మళ్లీ మీతో అంటానికి సిగ్గుపడ్తాడు కదా. ఆ విషయంలో మీరు తొందరపడకపోతే ఎలా చెప్పండి. ఇంకా ఆ విషయంలో వాడే నయం. మీరా వయస్సులో ఎలా తహ తహలాడి పోయారో జ్ఞాపకం తెచ్చుకుంటే తెలుస్తుంది వాడిబాధ" అంది కామాక్షమ్మ నవ్వుతూ.

## శ్రీ బి. యల్. సీతారామ్

"సరేలే! పెద్ద చెప్పొచ్చావు. నా పెళ్లి కాకముందు విషయాలు, నేను చెప్పకపోతే నీకేలా తెలిసేవి? ఇంతకీ వాడికంటే నీ తొందరెక్కువయిందే? కోడలు చేత మర్యాదలు పొందుదామనిగాబోలు!" చిన్నగా నవ్వుతూ అన్నాడు అవధాని.

"ఆ! ఈ రోజుల్లో కోడళ్లు వచ్చి చేస్తారన్న ఆశకూడానా! అదంతా మా కాలంలోనే! మన మాటలకేంగాని ఇంతకీ ప్రయాణం ఎప్పుడంటారూ?

"ఎల్లుండి దశిమి, మంచిరోజు. ఆ రోజు ప్రొద్దున్న బండికి బయలుదేరుదాం. అబ్బాయికి కూడా చెప్పి ఉంచు," అంటూ కండువా మీద వేసుకుని ఏదో పనిమీద బయటికి వెళ్ళిపోయాడు అవధాన్లు:

సాయంత్రం ఆరు గంటలవేళ కావస్తుంది ప్రకాశం అప్పుడే ఆఫీసునుండి తన గదిలోకి వచ్చి బట్టలు మార్చుకుని ఈజీ ఛైరులో కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. చల్లని గాలి వీస్తుంటే ఏవో ఆలోచనా పరంపరలతో నిట్టూర్పులు విడుస్తున్నాడు. "అబ్బ! తన కీపాటికి పెండ్లయి ఉంటే హాయిగా ఆఫీసునుంచి రాగానే చిరునవ్వుతో తనకెదురై వేడివేడి కాఫీ అందిస్తూ నవ్వుతూ తన వైపు ఓరగా చూస్తూ తన ఆఫీసు శ్రమనంతా మరపించేసేది గదా! తన ప్రియురాలు! ఆలోచనా లోకంనుంచి "ఏంరా! ప్రకాశం!" అన్న తల్లిపిలుపు ఈ లోకంలోకి లాక్కొచ్చింది!"

"ఆఫీసునుంచి వచ్చి ఎంతసేపైందిరా? ఏం అట్లా కూచున్నావు. ఒంట్లో బాగుంటే లేదా!"

"ఆ! ఏంలేదమ్మా. ఇవాళ ఆఫీసులో పని కొంచెం ఎక్కువయింది. కొంచెం విశ్రాంతి తీసుకుందామని ఇలా కూర్చున్నా"


"మరి రేపు ఆదివారంనాడే ముహూర్తం పెట్టారురా మీనాన్నగారు. మన ప్రయాణానికి."

"ఎక్కడికమ్మా"?

"అదే! మొన్న లక్ష్మీనారాయణగారు ఉత్తరం రాయలా? బెజవాడనుండి, వాళ్ళమ్మాయిని వచ్చి చూసుకోమ్మని? అందుకని బెజవాడ వెళ్ళద్దూ" అని కామాక్షమ్మ తన పనిమీద వెళ్లిపోయింది. ఆమాటలకి ప్రకాశం హృదయకమలం ఆనంద వికసితమైంది. ఎప్పుడొస్తుందా? ఆదివారం అని రోజులు లెక్క పెట్టుకుంటున్నాడు.

ప్రకాశం రైల్వేలో గుమాస్తాగా చేరి అప్పుడే రెండేళ్ళయింది. అతను బి. యే. లోకి రావటంతోటే సంబంధాలు రావటం మొదలుపెట్టాయి. కానీ ఈ నాలుగేళ్ళలోనూ ఒక్కటీ స్థిరపడలేదు. మరి తనకు పిల్లనచ్చితే తండ్రికి కట్నం నచ్చదాయె—తండ్రికి కట్నంనచ్చితే తనకు పిల్ల బాగుండదు. ఇలా ఎంతకాలం జరుగుతుంది! ఇక విసుగుపుట్టి ఎట్లాగయినా ఈ సంబంధం చేసుకు తీరాలిసిందే అనే నిశ్చయానికి వచ్చేశాడు.

ఆదివారం వచ్చేసింది. ఉదయం పది గంటలకల్లా భోజనం చేసి ప్రయాణం. హాతి



# ★ ఫలించని తాంబూలాలు ★

మంచి డ్రెస్సు వేసుకుపోవాలి. ప్రకాశం ఆలోచనలో పడ్డాడు. ఏ డ్రెసులో వెళ్తే బాగుంటుంది? ఒకవేళ ఆపిల్ల తనకు నచ్చినా తను ఆ పిల్లకు నచ్చాలాయె! మరి ఆ పిల్ల కాలేజీ ఫైనలు వరకూ చదివిందట. డ్రెస్సుల ఆర్భాటానికి లొంగుతుందో లేదో! కొంద రికి "నాచురల్ బ్యూటీ" కావాలి. కొంద రికి మోడరన్ ఫాషన్లు నచ్చుతాయి. ఏమైనా సరే తనుచాలా "అప్ టు డేట్" గా తయారై వెళ్లాలిసిందే! మరి ఇప్పుడు పెళ్ళికాకపోతే మరో సంబంధం వచ్చేవరకూ ఈ ఒంటరి జీవితం గడపటం ఎలా! పెట్టెలోని డ్రెస్సు లన్నీ తిరగేస్తూ ఆలోచనలతో మునిగి తేలు తున్నాడు.

"రైలు వేళవుతోందిరా! తొందరగా రా" అంటూ తండ్రి కేకవినిపించే టప్పటికి రెండు నిమిషాల్లో బాగా డ్రెస్ చేసుకొని బయలు దేరాడు.

బెజవాడలో లక్ష్మీనారాయణ గారిల్లు చేరేటప్పటికి సాయంత్రం నాలుగయింది. సమ్మంలో నే లక్ష్మీనారాయణ గారు ఎదురై మర్యాదగా ఆహ్వానించారు. ప్రయాణం ముచ్చటలతోనూ, కాఫీ ఫలహారాల తోనూ ఒకగండం గడిచింది. పాపం! ప్రకాశం తొందర వాళ్ళకెలా తెలుస్తుంది? ఇదంతా కనిపెడుతున్న కామాక్షమ్మ పిల్లను తీసుకురమ్మంటూ సుందరమ్మగారికి పుర మాయించింది. ఆమాట అనటం తరవాయిగా "శారద" వచ్చి అక్కడే చాపమీద కూర్చుంది. ఒక్కసారి అందరూ చూపులు ఆమె వైపు మరల్చారు.

"సంగీతం నేర్పిస్తున్నారా?" కామాక్షమ్మ అడిగింది.

"ఆ! ఇప్పుడే కృతులు నేర్చుకుంటోంది"

"అమ్మా! శారదా! ఒక త్యాగరాజ కృతి పాడమ్మా" అని తల్లిఅనడంతో శారద గొంతు విప్పి చక్కగా పాడటం మొదలు పెట్టింది. ఆమె గానమాధుర్యానికి అందరూ ఆనం దంలో మునిగిపోయారు. పాట అయి పోయింది.

ఇంతలో శారద చూసిన ఓరచూపుకి ప్రకాశం యథాస్థితికి వచ్చేలోగా అందరూ చూశారేమోనని చాలా సిగ్గుపడ్డాడు. వెంటనే ప్రకాశం అంగీకారం తెలుసుకుని నలుగురు పెద్దలనిపిల్చి తాంబూలాలు పుచ్చుకున్నారు.


'అనాసిన్'
నాలుగు మందులు గలది వైద్యుని ఔషధయోగమువంటిది

1. క్వైనైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫీన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'—గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి నరముల ముఖ్యస్థానము లందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి రూఢిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తి ని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షిత మైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు ! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారిణి ఎందుకనగా ప్రతివారున్ను 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు




జ్యోఫ్రీ మేన్నర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి ఉపయోగకులు. ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే

నాలుగురోజులలో ముహూర్తాలు చూసి రాస్తానంటూ అవధాన్లుగారు, వాళ్ళు వెళ్ళిపోయారు.

తను మూడువేలకన్నా ఎక్కువ ఇచ్చుకోలేక పోవటంతో ఇన్నాళ్ళనుండి కుదరకపోయినా ఇక కొద్దిరోజుల్లో తనకూతురు పెళ్ళి అయిపోతుందని ఇన్నాళ్ళూ తనుపడ్డ అవస్థలు ఇక కొద్దిరోజుల్లో గట్టెక్కిపోతాయని ఒక్కనిశ్వాసం విడిచారు నారాయణగారు.

వారం అయింది. పదిరోజులయింది, నెలవుతోంది. ఎన్నాళ్ళకూ అవధాన్లుగారి దగ్గరనుండి ఉత్తరంరాదు. నారాయణగారిభార్య అందుకుంది "ఏమండీ! అవధాన్లుగారు వాళ్ళు నాలుగురోజులలోనే ముహూర్తం పెట్టి రాస్తామన్నారే? "మరి ఉత్తరం ఏమన్నా వ్రాశారా?"

"ఇంతవరకూ రాలేదు. తాంబూలాలు కూడా పుచ్చుకున్నాక ఇన్నాళ్ళు ఆలస్యం ఎందుకో?"

"వాళ్ళకు కట్నం చాలకనా, లేకపోతే మనమ్మాయి కొంచెంనల్లగా ఉంటుందని ఇష్టం లేక అభిప్రాయం మార్చుకున్నారో" అడిగింది సుందరమ్మ.

"ఏమో ఇష్టం లేకపోతే వెంటనే సూచిస్తే సరిపోయేదిగా. తాంబూలాలు పుచ్చుకుని పదిమందిలోను ఒప్పుకున్నాక అట్లా ఎట్లా జరుగుతుంది? అయినా ఒకసారి వెళ్ళివద్దామనుకుంటున్నా. తాంబూలాలు పుచ్చుకుని స్థిర పర్చుకున్నాక ఇక ఆలస్యాలు జరుగకూడదు," అంటూ పడకకుర్చీలో పడుకుని పంచాంగం తిరగేస్తున్నాడు నారాయణగారు.

"ఏమిటండోయ్! పంచాంగం తిరిగేస్తున్నట్లున్నారే. అమ్మాయి పెళ్ళి కుదిరిందేమిటి?" నారాయణగారి స్నేహితుడు వచ్చి కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

"అవునండీ టంగుటూరిలో అవధాన్లుగారున్నారే వారి అబ్బాయికి స్థిరపర్చుకున్నాం"

"అదేమిటీ! ఆయన నాకు తెలియకపోవటం ఏమిటి? వారి అబ్బాయికి పెళ్ళయి అప్పుడే ఇరవైరోజులైందే!" ఆశ్చర్యంగా అన్నాడు స్నేహితుడు.

"ఆ! ఎట్లా అవుతుంది? మనింట్లో పదిమందిలోనూ తాంబూలాలు పుచ్చుకున్నారే! అందులో అవధాన్లుగారివంటి ఆయన అలాచేస్తాడా?" ఎంతో ఆవేశంతో అన్నాడు నారాయణగారు.

"నారాయణగారూ! ఇదివరకటి కాలం కాదండీ! ఇప్పుడు రోజులు మారాయిగా! పెళ్ళయినమాట వాస్తవం. ఇంకా నాకు తెలిసిందేమిటంటే అవధాన్లుగారు కోరినట్లు ఆరువేల కట్నం ఇచ్చారుట! ఆ పిల్లాడికి కూడ ఆ పిల్లపై మనస్సు కుదిరిందని విన్నాను. అంటే యీ కాలం "మోడరను ఫాషను లన్నీ చేసుకునేరకం పిల్లట. కాస్త బాగా చదువుకున్నది కూడానండీ. వీటన్నిటికీ తోడు కాస్త ఎఱ్ఱగా అందంగా ఉండటంతో వెంటనే ఆ అబ్బాయికి నచ్చింది. పెళ్ళి చేసేశారు."

"ఆరీ అవధాన్లూ! ఎంతపనిచేశాడు! పదిమందిలో తాంబూలాలు పుచ్చుకుని చివరికి ఇంత అప్రతిష్టకి పూనుకుంటాడా? నలుగురిని తీసుకువెళ్ళి ఆ పిల్లనిచ్చినాయన్ని ఎట్లా ఇచ్చాడో ఇంత పరువులేని వాడికి, పోయి హంగామాచేసి వస్తానంటూ" పట్టరాని కోపంతో లేచాడు నారాయణగారు.

"ఆ! ఇంకా ఇప్పుడెందుకు లెండి! అంతా అయిపోయింతర్వాత! జరిగినదానికి విచారించి ఏం లాభం?"

"అదికాదయ్యా! ఇప్పుడు నాపిల్లకిక పెళ్ళి ఎట్లాకాను? తాంబూలాలు పుచ్చుకుని మానేశారని పేరుపడిందంటే ఇక కొత్తగా వచ్చేవాళ్ళకు కూడా నా పిల్లలో ఏదో పెద్దలోపం ఉందని, లేకపోతే అవధానువంటి ఆయన ఎట్లా మానుకున్నాడని అందరూ అనుమానిస్తుంటారే! ఇంక నాపిల్లని చేసుకుంటానికి ఎవరొస్తారు." తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు నారాయణ.

"ఎందుకండీ అప్పుడే అట్లా దిగులు పడ్తారు. అంతా అట్లాగే ఉంటారుటండీ! ఇదిగాకపోతే దీని తాతలాంటి సంబంధం తీసుకొస్తాం. మావూరులోనే ఒక మంచి సంబంధముంది. మీరుఒప్పుకుంటే తక్షణమే తీసుకొస్తా." కానీ...

"ఎందుకండీ సందేహిస్తారు. కాస్తవెళ్ళి ఏదన్నా సంబంధం కుదిర్చి ఈ మాసంలోనే పిల్లపెళ్ళి అయింది అనిపించారంటే మీ ఋణం మర్చిపోలేను," ప్రాధేయపడ్తూ అడిగాడు నారాయణ.

"ఓ దానికేముందండి. ఇవాళే వెడదామనుకుంటున్నాగాని, కొంచెం డబ్బు ఇబ్బందిగా ఉంటంతో వచ్చే నెలలో ప్రయాణం పెట్టుకోవాలనుకుంటున్నా. ఇంతకీ ఒక ఇరవై రూపాయలుంటే చాలు ఇవాళే బయలుదేరి వెళ్ళొచ్చు?" సందర్భానుసారంగా తన ఇబ్బందిని బయటపెట్టాడు. నారాయణగారి స్నేహితుడు.

"అంతకన్నాటండీ. మీ రేవెళ్ళి ఆ సంబంధం కుదుర్చుకొచ్చి మా పిల్ల పెళ్ళి చేయిస్తే ఈ ఇరవై రూపాయలు ఒక లెక్కటండీ. ఇప్పటికే నాలుగేళ్ళనుండీ ఇలా చూసి పోయేవాళ్ళకోసం. రెండువేలన్నా ఖర్చయి ఉంటుంది. అందులో ఇదొక లెక్కా. కాని మీరైనంత త్వరలో వదిర్చారా మీ మేలు యావజ్జీవం మర్చిపోను" అంటూ ఇరవై రూపాయలు అతనిచేతిలో పెట్టాడు నారాయణ నిట్టూర్పుతో.

"నాల్గురోజులలో ఏసంగతీ చెప్తానంటూ సంతోషంగా సెలవు తీసుకున్నాడు స్నేహితుడు.

ఇదంతా ప్రక్కగదిలోనుంచి చూస్తూ వింటున్న "శారద" లేతహృదయంలో ఆశాసౌధాలన్నీ కూలిపోయి, మళ్ళీ అంతా మొదటికి రావటంతో ఒక్కసారి బావురుమంది. దిగాలుగ నారాయణగారు కుర్చీలో కూలబడ్డాడు. ★


# అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ చారమ్ అనేక సంవత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు నుండేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్ళల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory(A,P.W)
P. O Box No. 587, Calcutta.



స్కిన్‌డెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-౩౦.